నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల

ఆదివారం 22 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 22, 2023 | JOGULAMBA GADWAL | పేజీలు : 12 PAGES

## కేసీఆర్ మేలు మర్చిపోలేం..



కేంద్రం గ్యాస్ బండపై రాయితీ ఎత్తేసి కష్టాలపాలు చేసింది. పెంచిన గ్యాస్ ధరలతో ఎన్నో బాధలు పడుతున్నాం. వెయ్యి రూపాయలు పెట్టి సిలిండర్ కొనాలంటే ఇబ్బందిగా ఉంది. ధ రలు పెంచడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు సిలిండర్ కొనాలంటే జంకుతున్నారు. గ్యాస్ సిలిండర్ నింపియ్యాలంటే కన్నీళ్లు వస్తున్నాయి. గ్యాస్ ధరలు తగ్గిస్తే కొంచం ఊరట కలుగుతుంది. పేదల కష్టాలను కండ్లారా చూసిన సీఎం కేసీఆర్ సార్ గ్యాస్ బండ రూ.400కే ఇస్తామని ప్రకటించడంతో సంతోషం కలిగింది. పదేండ్లలో ఇచ్చిన హామీలన్నీ తు.చ. తప్పకుండా నెరవేరుస్తున్నడు. గ్యాస్ బండను కూడా రూ.400కే ఇస్తాడని బలంగా నమ్ముతున్నాం.

– పద్మావతి, పర్దిపురం, అయిజ మండలం



గద్వాల జిల్లాకేంద్రంలోని తేరుమైదానంలో నిర్వహించి బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి.. మహిళలు బతుకమ్మలతో పెద్ద ఎత్తున తరలిరావడంతో మైదానం కిటకిటలాడింది.. ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి, కుమారుడు సాకేత్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

IV సెంటర్ స్ప్రెడ్‌లో..



# సిలిండర్ ₹400లే..

మ్యానిఫెస్టోలో ప్రకటించిన బీఆర్ఎస్

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. పేదలు, సామాన్యుల బాధలు తెలిసిన సీఎం కేసీఆర్ అద్భుత పథకానికి రూపకల్పన చేశారు. పేదలపై మోదీ సర్కారు సిలిండర్ బండభారం మోపితే.. గులాబీ పార్టీ బాస్ మాత్రం తక్కువ ధరకే గ్యాస్ అందించాలని నిర్ణయించారు. త్వరలో హ్యాట్రిక్ విజయం అనంతరం ప్రభుత్వం ఏర్పాటయ్యాక వంట గ్యాస్ ధరను భారీగా తగ్గిస్తామని ప్రకటించారు. కేంద్రం పెంచే ధరలతో సంబంధం లేకుండా రూ.400కే అందజేస్తామని వెల్లడించారు. దీంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో 15 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనున్నది. ఒక్కో సిలిండర్‌పై ప్రస్తుతం ఉన్న రేట్ల ప్రకారం రూ.600పైగానే భారం తగ్గే అవకాశం ఉన్నది. పేదలు, ముఖ్యంగా మహిళలు కేసీఆర్ ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ చూసినా మ్యానిఫెస్టోపైనే చర్చ కొనసాగుతున్నది. పేదలకు లబ్ధి చేకూర్చేలా పథకాలు అందించడంలో బీఆర్ఎస్‌కు ఇంకెవరూ సాటిరారని ప్రశంసలు గుప్పిస్తున్నారు. మళ్లీ సీఎంగా కేసీఆరే రావాలని ముక్తకంఠంతో ప్రకటిస్తున్నారు. మోదీ సర్కారు ధరల మోతతో 30 శాతం కుటుంబాలు మళ్లీ కట్టెలపొయ్యి వెలిగిస్తుండగా.. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయంతో వీరందరికీ లబ్ధి కూరి గ్యాస్ పొయ్యి వాడనున్నారు.

– మహబూబ్‌నగర్, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)




- గృహిణులకు బీఆర్ఎస్ అద్భుత వరం
- మళ్లీ అధికారంలోకి రాగానే అమలు
- ఒక్కో సిలిండర్‌పై రూ.600పైనే భారం
- ఉమ్మడి పాలమూరు జిల్లాలో 15 లక్షల కుటుంబాలకు ప్రయోజనం
- ఎక్కడ చూసినా మ్యానిఫెస్టోపైనే చర్చ
- మళ్లీ కేసీఆర్ సర్కారే రావాలని ఆకాంక్ష
- కేంద్రం బండభారంపై మహిళల కన్నెర్ర
- మళ్లీ 30 శాతం కుటుంబాలకు కట్టెలపొయ్యే గతి
- కేసీఆర్ నిర్ణయంతో తగ్గనున్న భారం

వివరాలు 8లో..

## ఈవీఎంలు, వీవీ ప్యాట్లు అందజేత



- ట్రాన్స్‌జెండర్లకు ఆర్థికపరమైన అవకాశాలు
- ఓటుహక్కును వినియోగించుకోవాలి: కలెక్టర్ వల్లూరు క్రాంతి

8



ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న దాసరిపల్లి గ్రామస్తులు

# రైతురాజ్యం కేసీఆర్‌తోనే సాధ్యం

- కాంగ్రెసోళ్ల మాటలు నమ్మితే గోస తప్పదు
- హస్తం పార్టీవి అమలు కాని హామీలు
- వారి మాటలు నమ్మి మోసపోవద్దు..
- ప్రతిపక్షాలకు విద్యుత్‌పై మాట్లాడే హక్కు లేదు
- 60ఏండ్లు పాలించి వారు చేసిందేమీ లేదు..
- ఈ రెండు పార్టీలతో జాగ్రత్తగా ఉండాలి
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కేటీదొడ్డి, మల్దకల్ మండలాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

8

ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే రైతురాజ్యం సాధ్యమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. అమలు కాని హామీలతో కాంగ్రెసోళ్లు ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో కేటీదొడ్డి, మల్దకల్ మండలాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎమ్మెల్యే బండ్ల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

– గద్వాల, అక్టోబర్ 21

## కాళరాత్రి దేవీగా జోగుళాంబ

- ఏడోరోజు పూజలందుకున్న అమ్మవారు
- అశేష సంఖ్యలో పాల్గొన్న భక్తులు
- అలంపూర్‌లో వైభవంగా దేవీ నవరాత్రులు





దర్శనానికి క్యూలో నిల్చున్న భక్తులు, కాళరాత్రి అవతారంలో జోగుళాంబ